


# కుడిచేయి

**దేవుని కుడిచేయికి ఉన్న లక్షణాలు, ఆ కుడిచేయి (దక్షిణ హస్తము) చేయు పనులేంటో చూద్దాం.**

## ❖ దేవుని కుడిచేతి లక్షణాలు:-

**1. నీతితో నిండియున్నది:-**

కీర్తన 48:10 నీ కుడి చేయి **నీతితో నిండియున్నది.**

**2. నిత్యము సుఖములు కలవు :-**

కీర్తన 16:11 నీ కుడి చేతిలో నిత్యము సుఖములు కలవు.

**3. దీర్ఘాయువు కలదు:-**

సామె 3:16 దాని (జ్ఞానము) కుడిచేతిలో దీర్ఘాయువును దాని ఎడమ చేతిలో ధన ఘనతలును ఉన్నవి.

**4. ఏడు నక్షత్రములు కలవు:-**

ప్రక 1:20 అనగా కుడి చేతిలో నీవు చూసిన ఏడు నక్షత్రములను గూర్చిన మర్మమును, ఆ ఏడు సువర్ణ దీప స్తంభముల సంగతియు వ్రాయుము.

**5. అభయము కలదు:-**

ప్రక 1:17 ఆయన తన కుడి చేతిని నా మీద ఉంచి నాతో ఇట్లనెను - భయపడకుము.

**6. అతిశయము కలదు:-**

నిర్గమ 15:6 యెహోవా, నీ దక్షిణ హస్తము బలమొంది అతిశయించును. యెహోవా నీ దక్షిణ హస్తము శత్రువుని చితకగొట్టును.

**7. ద్వేషించు వారిని చిక్కించుకొనును:-**

కీర్త 21:8 నీ హస్తము నీ శత్రువులందరిని చిక్కించుకొనును. నీ దక్షిణ హస్తము నిన్ను ద్వేషించువారిని చిక్కించుకొనును

**8. ఉన్నతమైనది:-**

కీర్తన 89:13 పరాక్రమము గల బాహువు నీకు కలదు. నీ హస్తము బలమైనది. నీ దక్షిణ హస్తము ఉన్నతమైనది.

## ❖ దేవుని కుడి చేయి చేయు పనులు:-

**1. ఆదుకొనును:**

కీర్తన 18:35 నీ రక్షణ కేడెమును నీవు నాకందించుచున్నావు. నీ కుడిచేయి నన్ను ఆదుకొనెను. నీ సాత్వికము నన్ను గొప్పచేసెను.

కీర్తన 63:8 **నా** ప్రాణము నిన్ను అంటి వెంబడించుచున్నది. నీ కుడిచేయి నన్ను ఆదుకొనుచున్నది.

**2. రక్షించును:**

కీర్తన 60:5 నీ ప్రియులు విమోచింపబడునట్లు నీ కుడిచేత నన్ను రక్షించి నాకుత్తరమిమ్ము.

**కీర్తన 138:7** నేను ఆపదలలో చిక్కుబడియున్నాను. నీవు నన్ను బ్రదికించెదవు నా శత్రువుల కోపము నుండి నన్ను రక్షించుటకై నీవు నీ చేయి చాపెదవు. నీ కుడిచేయి నన్ను రక్షించును.

**3. పట్టుకొనును:**

*** నడిపించుటకు పట్టుకొనును:**

**కీర్తన 139:10** అక్కడను నీ చేయి నన్ను నడిపించును. నీ కుడిచేయి నన్ను పట్టుకొనును.

**4. మొక్కను నాటును:**

**కీర్తన 80:15** నీ కుడిచేయి నాటిన మొక్కను కాయుము. నీ కొరకు నీవు ఏర్పరచుకొనిన కొమ్మను కాయుము.

**5. కౌగిలించుకొనును:-**

**పరమ 8:3** అతని కుడిచేయి నన్ను కౌగిలించుచున్నది.

**6. ఆకాశవైశ్యాలమును వ్యాపింపజేసెను:-**

**యెష 48:13** నా హస్తము భూమి పునాది వేసెను. నా కుడిచేయి ఆకాశవైశ్యాలమును వ్యాపింపజేసెను.

**7. నేర్పిస్తుంది:-**

**కీర్తన 45:4** నీ దక్షిణ హస్తము భీకరమైన వాటిని జరిగించుటకు నీకు నేర్పును.

**8. విజయము కలుగజేయును:-**

**కీర్తన 98:1** ఆయన దక్షిణ హస్తము ఆయన పరిశుద్ధ బాహువు ఆయనకు విజయము కలుగజేసి యున్నది.

**9. సాహస కార్యములు చేయును:-**

**కీర్తన 118:16** యెహోవా దక్షిణ హస్తము సాహస కార్యములను చేయును.

**10. శత్రువుని చితకగొట్టును:-**

**నిర్గమ 15:6** యెహోవా, నీ దక్షిణ హస్తము బలమొంది అతిశయించును. యెహోవా నీ దక్షిణ హస్తము శత్రువుని చితకగొట్టును.

## ALERTS:-

**1. నీ కుడిచేయి నిన్ను అభ్యంతర పరచిన యెడల దానిని నరకాలి:**

**మత్తయి 5:30** నీ కుడిచెయ్యి నిన్నభ్యంతరపరచిన యెడల దాని నరికి నీ యొద్ద నుండి పారవేయుము; నీ దేహమంతయు నరకములో పడకుండ నీ అవయవములలో ఒకటి నశించుట నీకు ప్రయోజనకరము గదా.

**2. కుడిచేయి చేయునది ఎడమ చేతికి తెలియకూడదు:**

**మత్తయి 6:3** నీవైతే ధర్మము చేయునప్పుడు, నీ ధర్మము రహస్యముగా నుండు నిమిత్తము నీ కుడిచేయి చేయునది నీ యెడమ చేతికి తెలియక యుండవలెను.

**3. కుడిచేయి ఆడించును:**

**ప్రసంగి 10:2** జ్ఞాని యొక్క హృదయము అతని కుడిచేతిని ఆడించును, బుద్ధిహీనుని హృదయము అతని ఎడమ చేతిని ఆడించును.